నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023

RANGAREDDY

పేజీలు PAGES : 12


# సారొస్తున్నారు



నేడు ఇబ్రహీంపట్నంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ.. ఏర్పాట్లు పూర్తి

పార్టీ జెండాలు, కటౌట్లతో గులాబీమయమైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

గులాబీ బాస్ రాకతో కొత్త పుంతలు తొక్కనున్న ఎన్నికల ప్రచారం

8



కులకచర్లలో నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు అధిక సంఖ్యలో హాజరైన జనం



రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

# సంవత్సరంలో కృష్ణా జలాలు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో

## మొదట పరిగి నియోజకవర్గానికే సాగునీరు

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి** సంవత్సరంలో జిల్లాకు కృష్ణాజలాలను అందిస్తామని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డికి మద్దతుగా మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ఆయన కులకచర్ల లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 55 ఏండ్ల అధికారంలో కాంగ్రెస్ తెలంగాణకు చేసింది శూన్యమన్నారు. ప్రస్తుతం ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మభ్య పెడుతున్నదన్నారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎంలేనని, ఎప్పుడూ కుర్చీకోసం కుమ్ములాటలే తప్ప ఆ పార్టీతో ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు. రేవంత్‌ని ఇప్పుడంతా రేటెంత రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు. మొన్న ఓటుకు నోటు, నిన్న సీటుకు రేటు.. రేపు అధికారమిస్తే ప్లాట్లుగా చేసి రాష్ట్రాన్ని అమ్మేయ్యడన్న గ్యారెంటీ ఏమున్నదని ప్రశ్నించారు. అందువల్ల ప్రజలు ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించిన పాపానికి అక్కడి రైతులు చెంపలేసుకుంటున్నారన్నారు. మూడోసారి అధికారంలోకి రాగానే మరో నాలుగు కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ముదిరాజ్‌లు త్వరలో శుభవార్త వింటారన్నారు. మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించుకొని ప్రగతికి పట్టం కట్టాలని కోరారు. -పరిగి, నవంబర్ 13

సెంటర్ స్ప్రెడ్‌లో..

55 ఏండ్ల అధికారంలో తెలంగాణకు కాంగ్రెస్ చేసింది శూన్యం

అధికారంలోకి రాగానే మరో 4 కొత్త పథకాలు

ఎమ్మెల్యేగా మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి

కులకచర్ల రోడ్‌షోలో ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్

- సీఎం కేసీఆర్ చొరవతో జిల్లాలోనే ప్రగతిపథంలో ముందున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం
- పదేండ్ల కాలంలో రూ 2,931కోట్లతో పలు అభివృద్ధి పనులు

5

# అభివృద్ధిలో అదుర్స్